# వేగుచుక్క

VC NEWS

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ గురువారం 16 జనవరి 2025

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 178

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




2లో

**తిరుగు ప్రయాణంలో నగరవాసులు**



2లో..

## రైతుభరోసా తదితర పథకాల అమలు

21 నుంచి గ్రామ సభల ద్వారా ఎంపిక

జిల్లా కలెక్టర్లను ఆదేశించిన సి.ఎస్ శాంతికుమారి



2లో..

## కేంద్రమంత్రులతో మంత్రి శ్రీధర్ బాబు భేటీ

సెమీ కండక్టర్ల ఉత్పత్తిపై అశ్వినీ వైష్ణవ్‌తో చర్చ



2లో..

## రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాలపై నేతల చర్చ

ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్‌తో నేతల భేటీ

రాహుల్ పర్యటన, పార్టీ పదవులపైనా చర్చ

వివరాలు వెల్లడించిన పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

# బిఆర్ఎస్ కాదు.. బి ఆర్ఎస్ఎస్



### గులాబీ పార్టీపై రేవంత్ వ్యాఖ్యలు

న్యూఢిల్లీ: బీఆర్ఎస్ కాదని, అది బీఆర్ఎస్ఎస్ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఏఐసీసీ ప్రధాన కార్యాలయం ఇందిరాభవన్ ప్రారంభోత్సవానంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. జాతీయ స్థాయిలో బీజేపీ కాంగ్రెస్‌పై ఆరోపణలు చేస్తే.. తెలంగాణలో బీఆర్ఎస్ అదే ఫాలో అవుతోందని విమర్శించారు. ఆ పార్టీ తమకు నేర్పించాల్సిన అవసరం లేదన్నారు. తమ ప్రభుత్వం చట్ట ప్రకారం ముందుకెళు తోందని చెప్పారు. తెలంగాణలో ఎక్కడ శాంతిభద్రతల సమస్య ఎదురైనా అక్కడ పోలీసులు ఉంటారని చెప్పారు. తమకు పక్షపాత ధోరణి లేదని కుండబద్దలు కొట్టారు. బీఆర్ఎస్ హయాంలో కాంగ్రెస్ పార్టీ ఆఫీసులపైనా దాడులు జరిగాయని అన్నారు. బీజేపీ జూటా మాటలు చెప్పే పార్టీ అని విమర్శించారు. బీజేపీ నేతల వ్యాఖ్యలపై ఫోకస్ పెట్టాల్సిన అవసరం లేదన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశ స్వాతంత్ర్య విషయంలో మోహన్ భగవత్ వెంట ఉంటారా..? లేక దేశం కోసం ప్రాణాలు అర్పించిన

స్వాతంత్ర్య సమర యోధుల పక్షాన నిలుస్తారా..? అన్నది తేల్చాలని సీఎం డిమాండ్ చేశారు. 140 ఏండ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు సొంత భవనం కల సాకారమైందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఏ స్వార్థం లేకుండా దళితులు, గిరిజనులు, మైనార్టీల సంక్షేమం కోసం కాంగ్రెస్ పనిచేస్తోందని అన్నారు. నిన్న గాక మొన్న వచ్చిన ప్రాంతీయ పార్టీలతో పాటు బీజేపీ సైతం సొంత కార్యాలయ భవనాలను సమకూర్చుకున్నాయని చెప్పారు. ప్రాంతీయ పార్టీల ఆర్థిక స్థితిగతులు ఏవిధంగా ఉన్నాయో చూడాలని అన్నారు.



2లో

## 70 ఏళ్ల వృద్ధ రైతు దీక్షకు 111 మంది రైతులు మద్దతు



2లో

## న్యూఢిల్లీ స్థానానికి నామినేషన్ దాఖలు చేసిన కేజ్రీవాల్

## ఖమ్మం పత్తి మార్కెట్‌లో భారీ అగ్నిప్రమాదం



ఖమ్మం పత్తి మార్కెట్‌లో బుధవారం రాత్రి భారీ అగ్నిప్రమాదం సంభవించింది. వేల సంఖ్యలో ఉన్న పత్తి బస్తాలు కాలిపోతున్నాయి. మార్కెట్ సిబ్బంది అప్రమత్తమై అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించింది.

ఖమ్మం పత్తి మార్కెట్‌లో బుధవారం రాత్రి భారీ అగ్నిప్రమాదం సంభవించింది. వేల సంఖ్యలో ఉన్న పత్తి బస్తాలు కాలిపోతున్నాయి. మార్కెట్ సిబ్బంది అప్రమత్తమై అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించింది.

ఘటనాస్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది.. మంటలను ఆర్పేందుకు యత్నిస్తోంది. భారీగా మంటలు ఎగిసిపడ డంతో మంటలను ఆర్పేందుకు తీవ్రంగా శ్రమించాల్సి వస్తోంది. దట్టమైన పొగలు కమ్ముకోవడంతో స్థానికులు తీవ్ర భయాందో ళనకు గురవుతున్నారు. అగ్నిప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## తెలుగు రాష్ట్రాలకు కొత్తగా ఆరుగురు జడ్జిలు

**సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు**

**తెలంగాణ హైకోర్టు సిజెగా జస్టిస్ట్ సంజయ్ పాల్ నియామకం**



**న్యూఢిల్లీ:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ హైకోర్టులకు జడ్జిలుగా పలువురి పేర్లను సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసింది. తెలంగాణ హైకోర్టుకు నలుగురు, ఏపీ హైకోర్టుకు ఇద్దరి పేర్లను సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసింది. తెలంగాణ హైకోర్టుకు వై.రేణుక, నందికొండ నర్సింగరావు, తిరుమల దేవి, మధుసూదన్ రావు; ఏపీ హైకోర్టుకు హరిహరనాథ శర్మ, యడవల్లి లక్ష్మణరావు పేర్లు సిఫార్సు చేసింది. జ్యుడీషియల్ ఆఫీసర్ల కోటాలో ఈ ఆరుగురు పేర్లను కొలీజియం సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది. ఇదిలావుంటే తెలంగాణ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సుజయ్‌పాల్‌ను రాష్ట్రపతి నియమించారు. హైకోర్టు సీనియర్ న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ సుజయ్‌పాల్‌కు సీజేగా బాధ్యతలు అప్పగిస్తూ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.

# సుప్రీం కోర్టులో కేటీఆర్‌కు నిరాశ..





హైదరాబాద్ ఫార్ములా ఈ-కారు రేసు కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసలో ఏ1గా ఉన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు సుప్రీం కోర్టులో నిరాశ ఎదురైంది. ఈ కేసును కొట్టేయాలని కేటీఆర్ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేయగా.. న్యాయస్థానం కొట్టేసిన సంగతి తెలిసిందే. హైకోర్టు ఆదేశాలను సవాల్ చేస్తూ.. కేటీఆర్ సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయగా నేడు బేలా ఎం.త్రివేది, జస్టిస్ ప్రసన్న వర్లె నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి.. హైకోర్టు ఆదేశాల్లో జోక్యం చేసుకోలేమని చెప్పింది. విచారణ ప్రాథమిక దశలోనే ఉందని సుప్రీం అభిప్రాయపడింది. ప్రత్నామ్నాయ మార్గాలు మీకు ఉన్నాయి కదా అని కేటీఆర్ తరపు న్యాయవాది సిద్ధార్థ్ దవేని ప్రశ్నించింది. పిటిషన్‌ను డిస్మస్ చేస్తామని స్పష్టం చేసింది. దీంతో వెనక్కి తగ్గిన కేటీఆర్ తరపు న్యాయవాది తామే పిటిషన్‌ను వెనక్కి తీసుకుంటామని చెప్పారు.

ఇక పిటిషన్ విచారణ సందర్భంగా వాడీవేడీగా వాదనలు జరిగాయి. రాజకీయ కారణాలతోనే కేసు నమోదు చేశారని కేటీఆర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. అయితే.. ప్రతిపక్ష నేతగా ఉంటే కేసులు ఎదుర్కోవాలి కదా..? అని జస్టిస్ బేలా ఎం త్రివేది కేటీఆర్ తరపు న్యాయవాదిని ప్రశ్నించారు. ప్రభుత్వం తరపు న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపిస్తూ.. ఈ కేసులో అవినీతి జరిగిందని.. అందుకు సంబంధించిన ఆధారాలు ఏసీబీ వద్ద ఉన్నాయని చెప్పారు. పూర్తి స్థాయి విచారణ జరిపితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయన్నారు. ఇప్పటికే కేటీఆర్ విచారణకు హాజరయ్యారని.. కేసు విచారణ దశలో ఉన్న నేపథ్యంలో క్వాష్ చేయటం సరైన నిర్ణయం కాదన్నారు.

ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం హైకోర్టు తీర్పులో తాము జోక్యం చేసుకోలేమంటూ పిటిషన్‌ను డిస్మిస్ చేశారు. అయితే పిటిషన్ వెనక్కి తీసుకుని.. మళ్ళీ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించేందుకు తమకు అవకాశం ఇవ్వాలని కేటీఆర్ తరపు న్యాయవాది సుప్రీం ధర్మాసనాన్ని కోరారు. పిటిషన్ విత్ డ్రా చేసుకునే అవకాశం కల్పించిన సుప్రీం ధర్మాసనం.. మళ్లీ హైకోర్టుకు వెళ్లే స్వేచ్ఛను మాత్రం ఇవ్వలేమని స్పష్టం చేసింది. దీంతో పిటిషన్‌ను విత్‌డ్రా చేసుకుంటామని కేటీఆర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. కాగా,కేటీఆర్ రేపు ఈడీ విచారణను ఎదుర్కొనున్నారు. ఇప్పటికే ఆయన్ను ఏసీబీ ఓ దఫా విచారించగా.. గురవారం ఈడీ విచారణకు హాజరు కానున్నారు.

# నౌకాదళం మరింత బలోపేతం

**అత్యాధునిక ఆస్త్రాల జోడింపు**


**యుద్ధనౌకలను జాతికి అంకితం చేసిన మోడీ**



**ముంబయి:** భారత నౌకాదళ అమ్ముల పొదిలో మరో మూడు అస్త్రాలు చేరాయి. అధునాతన యుద్ధ నౌకలు, ఐఎన్ఎస్ సూరత్, ఐఎన్ఎస్ నీలగిరి, జలాంతర్గామి ఐఎన్ఎస్ వాఘ్‌షీర్‌లను బుధవారం నౌకాదళంలో చేర్చుకున్నారు. ముంబయిలోని నేవల్ డాక్‌యార్డ్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ హాజరై.. యుద్ధ నౌకలను జాతికి అంకితం చేశారు. వీటి రాకతో నౌకదళ బలం మరింత పటిష్టం కానుంది. ఆయుధ తయారీ, సముద్ర భద్రతలో అగ్రగామి కావాలని ముందుకుసాగుతున్న భారత్ లక్ష్యసాధనకు ఇది పెద్ద ముందడుగుగా నిలిచింది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'దేశ రక్షణలో సైనికుల సేవలు ఎనలేనివి. దేశ భద్రత కోసం వారు ప్రాణాలను సైతం లెక్క చేయరు. నౌకాదళం బలోపేతానికి నేడు మరో ముందడుగు పడింది. తొలిసారిగా.. రెండు యుద్ధ నౌకలు, జలాంతర్గామిని ఒకేసారి మనం ప్రారంభించుకున్నాం. ఇవన్నీ భారత్‌లో తయారైనవే. వీటితో నౌకాదళానికి నూతన బలం, దార్శనికత అందుతుంది' అని వివరించారు. 'సముద్ర తీర రక్షణకు మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. గత పదేళ్లలో 33 యుద్ధ నౌకలు, ఏడు జలాంతర్గాములు నేవీలో చేరాయి. రక్షణరంగ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నాం. దేశ రక్షణ ఉత్పత్తుల విలువ రూ.1.25 లక్షల కోట్లు దాటింది. మన రక్షణ పరికరాలను 100కు పైగా దేశాలకు ఎగుమతి చేస్తున్నాం. మాదక ద్రవ్యాలు, ఆయుధాలు, ఉగ్రవాదం నుంచి సముద్రతీరాలను రక్షించడంలో మనం ప్రపంచ భాగస్వామిగా మారాలి' అని ప్రధాని పిలుపునిచ్చారు. ఐఎన్ఎస్ సూరత్.. పీ15బీ గైడెడ్ మిసైల్ డిస్ట్రాయర్ ప్రాజెక్ట్ కింద అభివృద్ధి చేస్తున్న నాలుగో యుద్ధనౌక.

## నార్సింగి డబుల్ మర్డర్ కేసు.. వెలుగులోకి కీలక విషయాలు

2లో





2లో

## విద్యామండలి కీలక ప్రకటన విడుదల

టీజీ ఎప్‌సెట్ పరీక్షలకు తేదీలు ఖరారు, మే 2 నుంచి 5 వరకు ఇంజినీరింగ్ పరీక్షలు

# ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయం ప్రారంభం



**న్యూఢిల్లీ:** ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ నూతన కేంద్ర కార్యాలయాన్ని బుధవారం ప్రారంభించారు. 9 కోట్లా రోడ్డులో ఆరు అంతస్తుల్లో అత్యాధునిక సౌకర్యాలతో ఈ నూతన కార్యాలయాన్ని నిర్మించారు. కొత్త కార్యాలయాన్ని పార్టీ అగ్రనేత సోనియా గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రారంభించారు. కొత్త భవనానికి 'ఇందిరా గాంధీ భవన్'గా పేరు పెట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ సహా కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, రాష్ట్రాల చీఫ్‌లు మొత్తం 400 మంది లీడర్లు పాల్గొన్నారు. కాగా, గత ఐదు దశాబ్దాలుగా అక్బర్ రోడ్డు 24వ నెంబర్ బంగ్లాలో ఏఐసీసీ కార్యకలాపాలు కొనసాగాయి. అయితే, ప్రభుత్వ బంగ్లాల్లో పార్టీ కార్యాలయాలు ఉండకూడదన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో అందుకు అనుగుణంగా అన్ని పార్టీలు సొంత భవనాలను నిర్మించుకుంటున్నాయి. ఇక 2008లో దీన్ దయాల్ ఉపాధ్యాయ మార్గ్‌లో కాంగ్రెస్ పార్టీ నూతన భవన నిర్మాణానికి కేంద్రం స్థలం కేటాయించింది. దీంతో 2009లో కార్యాలయం నిర్మాణ పనులు మొదలు పెట్టగా.. 15 ఏళ్లుగా ఈ నిర్మాణ పనులు సాగాయి.

వేగుచుక్క

# రైతుభరోసా తదితర పథకాల అమలు



హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న నాలుగు పథకాలకు సంబంధించిన లబ్దిదారుల జాబితాను ఈనెల 21వ తేదీ నుండి నిర్వహించే గ్రామ సభలలో ఆమోదం పొందాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలను ఈనెల 26 వ తేదీన ప్రారంభించాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు తగు కార్యాచరణపై జిల్లా కలెక్టర్లతో నేడు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా సి.ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, ఈ నాలుగు ప్రతిష్టాత్మక పథకాలకు లబ్దిదారుల ఎంపికలో ఏవిధమైన అపోహలకు తావివ్వకూడదని స్పష్టం చేశారు. ఈ పథకాలన్నీ నిజమైన అర్హులకే దక్కేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రైతు భరోసాకు సంబంధించి భూముల వివరాలను రెవిన్యూ శాఖ ద్వారా వ్యవసాయ శాఖకు పంపడం జరిగిందని, సాగుయోగ్యంకానిభూములను క్షేత్ర స్థాయిలో తనిఖీ నిర్వహించాలని అన్నారు. సంయుక్త సందర్శనలు నిర్వహించి, గ్రామసభల్లో వ్యవసాయ యోగ్యం కాని భూముల వివరాలు ప్రదర్శించి, చదివి వినిపించి ఆమోదం పొందాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు సంబంధించి, ఉపాధిహామీ పథకంలో కనీసం 20 రోజులు పనిచేసిన భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబాల జాబితాను, గ్రామ సభల్లో ప్రకటించి ఆమోదం పొందాలని సి.ఎస్ తెలిపారు.రేషన్ కార్డుల మంజూరీకై రూపొందించిన లబ్దిదారుల ముసాయిదా జాబితా గ్రామసభల్లో ఆమోదం పొందాలన్నారు. ఇదేవిధంగా, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు విషయంలో ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శక సూత్రాల ఆదేశాలకు అనుగుణంగా లబ్దిదారుల ముసాయిదా జాబితా ను గ్రామాలలో ప్రదర్శించాలనిఅన్నారు. గ్రామీణ ప్రాంతాలలో, గ్రామపంచాయతీల వారిగా మరియు పట్టణ ప్రాంతాల్లో వార్డుల వారిగా సభలు నిర్వహించాలన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో లబ్దిదారుల సంఖ్య ఎక్కువగా ఉన్నందున, లబ్దిదారుల జాబితా ఎంపిక, డాటా ఎంట్రీ, క్షేత్ర స్థాయి వెరిఫికేషన్ తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ను ఆదేశించారు. ప్పటివరకు, ఈ నాలుగు పథకాలకు సంబంధించి క్షేత్ర స్థాయి పరిశీలన, ప్రత్యేక బృందాల ఏర్పాటు, ముసాయిదా జాబితా తయారీ, డేటా ఎంట్రీ ఏర్పాట్లు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు చేసిన ప్రత్యేక శ్రద్ధని సి.ఎస్ అభినందించారు. ఈ నాలుగు పథకాల అమలుకై రూపొందించిన కార్యాచరణ ప్రణాళిక అనుగుణంగా అమలయ్యేలా సంబంధిత కార్యదర్శులు పర్యవేక్షించాలని సి.ఎస్. శాంతి కుమారి ఆదేశించారు. టెలి కాన్ఫరెన్స్ లో రెవిన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, పౌర సరఫరాల శాఖ ముఖ్య కార్యదర్శిడి.ఎస్. చౌహాన్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి బుద్ధప్రకాష్, పంచాయితీ రాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, రాష్ట్రంలో అన్ని జిల్లాల కలెక్టర్లు, జీహెచ్ఎంసి కమిషనర్, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రులతో మంత్రి శ్రీధర్ బాబు భేటీ



న్యూఢిల్లీ: ఢిల్లీ పర్యటనలో ఉన్న మంత్రి శ్రీధర్ బాబు కేంద్రమంత్రులతో భేటీ అయ్యారు. పలు అంశాలపై వారితో చర్చించారు. సెమీ కండక్టర్ల ఉత్పత్తిలో తెలంగాణకు సహకరించాలని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు కోరారు. దేశంలోనే తెలంగాణను అగ్రస్థానంలో నిలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, కేంద్రం కూడా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా మంత్రి శ్రీధర్‌బాబు.. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్‌ను ప్రత్యేకంగా కలిశారు. తెలంగాణలో సెమీ కండక్టర్ల తయారీకి ముందుకొచ్చే పరిశ్రమలకు కల్పిస్తున్న ప్రోత్సాహకాలు, ఇతర అంశాలను కేంద్ర మంత్రికి శ్రీధర్ బాబు వివరించారు. రాబోయే రోజుల్లో ఈ రంగంలో తెలంగాణ అగ్రస్థానంలో నిలుస్తుందని తెలిపారు. ఏఐ, సైబర్ సెక్యూరిటీకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరించారు. పలు ప్రముఖ సంస్థలు తెలంగాణలో తమ డేటా సెంటర్లను ఏర్పాటు చేసేందుకు ముందుకొస్తాయని, ఇలాంటి తరుణంలో డేటా భద్రత కీలకంగా మారిందన్నారు. అందుకే 'నేషనల్ డిజాస్టర్ రికవరీ జోన్' ఏర్పాటు చేయాల్సి ఉందని ఈ అంశంపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ఫిబ్రవరి 24న హైదరాబాద్‌లో నిర్వహించనున్న బయో ఏషియా సదస్సుకు హాజరు కావాలని కోరారు. ఇకపోతే మరో కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌ను కూడా మంత్రి కలిశారు. పలు అంశాలపై ఇద్దరు చర్చించారు.

# తిరుగు ప్రయాణంలో నగరవాసులు టోల్ గేట్ వద్ద భారీగా ట్రాఫిక్ జామ్




**హైదరాబాద్,:** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సొంతూళ్లకు వెళ్లిన హైదరాబాద్ వాసులు తిరుగుపయనమయ్యారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ నుంచి హైదరాబాద్‌కు వస్తున్న వాహనాల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. యాదాద్రి జిల్లా పరిధిలోని పంతంగి టోల్‌లాజా వద్దకు భారీగా వాహనాలు చేరుకుంటున్నాయి. పంతంగి టోల్‌ఎ÷-లాజాలోని 12 టోల్‌బూత్‌ల ద్వారా ఏపీ నుంచి తెలంగాణ వైపు వాహనాలను అనుమతిస్తున్నారు. కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరడంతో నెమ్మదిగా ముందుకు కదులుతున్నాయి. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా పోలీసులు ముందస్తు ఏర్పాట్లు చేశారు. ఏపీ వ్యాప్తంగా ప్రయాణ ప్రాంగణాల్లోనూ రద్దీ పెరుగుతోంది. సొంతూళ్లకు వచ్చిన వారంతా తిరుగుపయనమవడంతో విజయవాడ బస్టాండ్, రైల్వే స్టేషన్‌లో రద్దీ ఒక్కసారిగా పెరిగింది. రద్దీని దృష్టిలో పెట్టుకొని పలు ప్రాంతాలకు ఏపీఎస్‌ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. విజయవాడ నుంచి హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, తదితర ప్రాంతాలకు 116 అదనపు సర్వీసులను అందుబాటులోకి తీసుకొచ్చింది. అదనపు బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం కల్పించామని.. సాధారణ ఛార్జీలే వసూల చేస్తున్నట్లు ఏపీఎస్ ఆర్టీసీ తెలిపింది.

# రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాలపై నేతల చర్చ



న్యూఢిల్లీ: తెలంగాణలో రాహుల్ పర్యటనపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ రాష్ట్ర నేతలతో చర్చించారు. పార్టీ పటిష్టత తదితర అంశాలపైనా చర్చించినట్లు సమాచారం.

కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ నివాసంలో తెలంగాణ ముఖ్యనేతల కీలక సమావేశం జరిగింది. సీఎం రేవంత్‌రెడ్డితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ తదితరులు సమావేశానికి హాజరయ్యారు. సుమారు గంటన్నర పాటు వివిధ అంశాలపై కేసీ వేణుగోపాల్‌తో చర్చించారు. ఫిబ్రవరి తొలి లేదా రెండో వారంలో రాష్ట్రంలో రాహుల్ గాంధీ సభ ఉంటుందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. కేసీ వేణుగోపాల్‌తో కాంగ్రెస్ నేతల భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'సూర్యాపేట లేదా ఖమ్మంలో రాహుల్ సభ ఉండే అవకాశముంది. ఈ నెలాఖరులోపు నామినేటెడ్, కార్పొరేషన్ ఛైర్మన్ల భర్తీ ఉంటుంది. కేబినెట్ విస్తరణపై సీఎం, అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుంది. పీసీసీ కార్యవర్గం కూర్పుపై చర్చించాం. ప్రజల్లో ఉన్నవారికే డీసీసీ అధ్యక్ష పదవులు' ఇస్తాం అని మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఫిబ్రవరిలో తెలంగాణలో పర్యటించనున్నారు. ఈ మేరకు ఆయన పర్యటన ఖరారుపై ఢిల్లీలో కేసీ వేణుగోపాల్ తో రాష్ట్ర మంత్రులు, ఇతర నేతలు చర్చించారు. ఢిల్లీలోని కేసి వేణుగోపాల్ నివాసంలో తెలంగాణ ప్రభుత్వ పనితీరుపై చర్చించారు. సంస్థాగత అంశాలతో పాటు, శాఖల వారీగా పనితీరుపై సమీక్ష చేపట్టారు. కేసీ వేణు గోపాల్ మంత్రులతో ముఖాముఖి భేటీలు నిర్వహించారు. మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. ఈ నెలాఖరు లేదా ఫిబ్రవరి మొదటి వారంలో సూర్యాపేట లేదా ఖమ్మంలో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. 'సంవిధాన్ బచావో' ర్యాలీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పాల్గొననున్నారని అన్నారు. ఈ సమావేశంలో ఈ నెలాఖరు కల్లా నామినేటేడ్ పదవులను భర్తీ చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. అంతేకాకుండా.. పీసీసీ కార్యవర్గం ఏర్పాటు పూర్తి చేయాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. క్షేత్ర స్థాయిలో పనిచేసే నిజమైన కార్యకర్తలకే జిల్లా కాంగ్రెస్ కమిటీ' (డీసీసీ) అధ్యక్ష పదవులివ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. డీసీసీ అధ్యక్షులు ప్రతిపాదించి, సిఫార్సు చేసే వారికే ప్రాధాన్యతనిచ్చి, వచ్చే ఎన్నికల్లో టికెట్లు ఇవ్వనుంది అధిష్ఠానం. వచ్చే జీహెచ్ఎంసీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం దిశగా సమిష్టిగా సన్నద్ధం కావాలని నిర్దేశర చేశారన్నారు.

మంత్రివర్గ విస్తరణ, మార్పులు, చేర్పులు పై అధిష్ఠానం, ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకుంటారని చెప్పారు.

# 70 ఏళ్ల వృద్ధ రైతు దీక్షకు 111 మంది రైతులు మద్దతు

న్యూఢిల్లీ: పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించాలని కోరుతూ పంజాబీ రైతు జగ్జీత్ సింగ్ దల్లేవాల్.. గత 50 రోజుల నుంచి ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు. హర్యానాలోని ఖనౌరి బోర్డర్ సమీపంలో ఆ 70 ఏళ్ల వృద్ధ రైతు దీక్ష చేస్తున్నాడు. ఆ రైతుకు తోడుగా ఇప్పుడు మరో 111 మంది పంజాబీ రైతులు ఆమరణ దీక్షకు పూనుకున్నారు. నల్ల దుస్తులు ధరించి ఇవాళ నిరసనకు దిగారు. రైతుల చేపడుతున్న ఆమరణ దీక్షను అడ్డుకునేందుకు హర్యానా బోర్డర్ సమీపంలో భారీగా పోలీసుల్ని మోహరించారు. దల్లేవాల్ ఆమరణ దీక్ష నేటితో 51వ రోజుకు చేరుకున్నది. ఆయన కేవలం నీళ్లు సేవిస్తూ ఇన్నాళ్లు గడిపారు. ఇప్పుడు నీళ్లు తాగడం కూడా ఇబ్బందిగా మారినట్లు పంజాబీ రైతులు పేర్కొన్నారు. అవయవాలు దెబ్బతినే అవకాశం ఉన్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు. దల్లేవాల్ ఏమీ తినడం లేదని ఇటీవల రైతులు తెలిపారు. సీనియర్ రైతు దల్లేవాల్ ఆరోగ్యం క్షీణిస్తున్నట్లు డాక్టర్లుచెప్పారు. అతని కీటోన్ స్థాయి ఎక్కువగా ఉన్నట్లు తెలిపారు. మజిల్ మాస్ కూడా పడిపోయినట్లు వెల్లడించారు. ఇవాళ మధ్యాహ్నం రెండు గంటల నుంచి 111 మంది రైతులు కొత్తగా ఆమరణ దీక్షకు దిగినట్లు రైతు నేత అభిమన్యు కోహర్ తెలిపారు. దల్లేవాల్ కన్నా ముందే తమ ప్రాణాలు బలి ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆ రైతులు చెప్పారు.

# న్యూఢిల్లీ స్థానానికి నామినేషన్ దాఖలు చేసిన కేజ్రీవాల్

**న్యూఢిల్లీ:** వచ్చే నెల 5వ తేదీన ఢిల్లీ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఎన్నికలకు సంబంధించి ఈ నెల 10న నోటిఫికేషన్ విడుదల కాగా.. 17వ తేదీ వరకు నామినేషన్‌లకు అవకాశం కల్పించారు. ఇక గడువు సమీపిస్తుండటంతో రాజధానిలో నామినేషన్‌లు జోరందుకున్నాయి. ఇప్పటికే కల్కాజీ అసెంబ్లీ నియోజకవర్గానికి ఢిల్లీ సీఎం అతిశీ నామినేషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. తాజాగా మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ నామినేషన్ దాఖలు చేశారు. కేజ్రీవాల్ న్యూ ఢిల్లీ స్థానం నుంచి పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఇవాళ నామినేషన్ దాఖలు చేశారు. ఇవాళ ఉదయం తన కుటుంబ సభ్యులతో కలిసి కన్నౌట్ ప్రాంతంలోని హనుమాన్ ఆలయాన్ని సందర్శించారు. అక్కడ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రిటర్నింగ్ ఆఫీస్‌కు ర్యాలీగా వెళ్లి.. అక్కడ నామినేషన్ దాఖలు చేశారు. రిటర్నింగ్ ఆఫీసర్‌కు నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని ప్రజలను కోరారు. కాగా ఢిల్లీలోని మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఫిబ్రవరి 5న పోలింగ్ జరగనుంది. ఫిబ్రవరి 8న ఓట్లను లెక్కించి ఫలితాలు వెల్లడించనున్నారు.

# ఎపిలో కాంగ్రెస్ బలోపేతంపై చర్చించా

**న్యూఢిల్లీ:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పార్టీ బలోపేతంపై రాహుల్, వైఎస్ షర్మిల ఇద్దరూ చర్చించారు. అలాగే ఏపీ తాజా రాజకీయ పరిస్థితులపై చర్చలు జరిపారు. అనంతరం కార్యాలయం ప్రారంభోత్సవంపై ఎక్స్ వేదికగా షర్మిల తన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏఐసీసీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం ఏఐసీసీ కేంద్ర నూతన కార్యాలయ ప్రారంభోత్సవం సందర్భంగా ఆమె ఢిల్లీకి చేరుకున్నారు. ఉదయం 10:30 గంటలకు జరిగిన కార్యక్రమంలో షర్మిలా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ అగ్రనేతలు, ముఖ్యమంత్రులు, మంత్రులు పెద్దఎత్తున హాజరయ్యారు. కాగా, ఏఐసీసీ కార్యాలయం ప్రారంభోత్సవం అనంతరం రాహుల్ గాంధీతో షర్మిల భేటీ అయ్యారు. 'ఢిల్లీలోని కోట్లా రోడ్డులో ఆరు అంతస్తుల్లో అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన కాంగ్రెస్ పార్టీ కొత్త కార్యాలయం 'ఇందిరా భవన్'ని అగ్ర నాయకురాలు శ్రీమతి సోనియా గాంధీ ప్రారంభించడం సంతోషంగా ఉంది. ఇలాంటి చారిత్రాత్మక కార్యక్రమంలో నేనూ పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నా. ఈ ఆరు అంతస్తుల భవనంలో 140 ఏళ్ల కాంగ్రెస్ పార్టీ చరిత్రకు సంబంధించిన అద్భుతమైన ఫొటోలు ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా దివంగత మహానేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్రకు సంబంధించిన ఫొటోలు కార్యాలయంలో ఏర్పాటు చేయడం ఆనందంగా ఉంది. పాదయాత్ర ఫొటోలు కొత్త కార్యాలయంలో పెట్టడం వైఎస్ రాజశేఖర్ రెడ్డిపై కాంగ్రెస్ పార్టీకి ఉన్న గౌరవాన్ని తెలియజేస్తోంది. కొత్త ఏడాదిలో ప్రారంభించు కున్న ఈ నూతన భవనం నుంచే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందనే ధీమా వ్యక్తమవుతోంది' అంటూ ట్వీట్ చేశారు. బుధవారం ఉదయం ఏఐసీసీ నూతన కార్యాలయాన్ని కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ ప్రారంభించారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నూతన భవనంలో పార్టీ జెండా ఎగురవేశారు. ఈ భవనానికి ఇందిరాభవన్‌గా నామకరణం చేశారు. ఈ వేడుకలో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ , ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు పాల్గొన్నారు.

# నార్సింగి డబుల్ మర్డర్ కేసు.. వెలుగులోకి కీలక విషయాలు

హైదరాబాద్ నార్సింగిలో మంగళవారం వెలుగు చూసిన డబుల్ మర్డర్ ఘటన కలకలం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ డబుల్ మర్డర్ కేసులో పోలీసులు కీలక పురోగతి సాధించారు. మృతులను గుర్తించారు. హత్యలకు వివాహేతర సంబంధం కారణంగా ప్రాథమిక నిర్ధరణక వచ్చారు. అంతే కాకుండా మర్డర్ కేసులో కీలక విషయాలను గుర్తించారు.

సంక్రాంతి పండ వేళ హైదరాబాద్ నార్సింగిలో దారుణం వెలుగు చూసింది. ఓ మహిళతో పాటుగా యువకుడు దారుణ హత్యకు గురయ్యారు. పుప్పాల్‌గూడ అనంత పద్మనాభస్వామి ఆలయ గుట్టల వద్ద సంక్రాంతి సందర్భంగా మంగళవారం (జనవరి 14) ఉదయం స్థానికులు కొందరు గుట్టపై నుంచి గాలిపటాలు ఎగరేస్తుండగా.. అక్కడ ఓ మృతదేహాన్ని గుర్తించి షాక్‌కు గురైయ్యారు. వెంటనే పోలీసులకు సమాచారమిచ్చారు. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు.. ఆ యువకుడి మృతదేహానికి కొన్ని మీటర్ల దూరంలోనే పడి ఉన్న మరో మహిళ డెడ్‌బాడీని సైతం గుర్తించారు. తలపై బండరాయితో మోది ఇద్దరిని అత్యంత దారుణంగా హత్య చేసినట్లు పోలీసులు గుర్తించారు.

కాగా, ఈ డబుల్ మర్డర్ కేసులో పోలీసులు పురోగతి సాధించారు. మృతులు మధ్యప్రదేశ్‌కు చెందిన అంకిత్ సాకేత్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన బిందుగా నిర్ధారించారు. నానక్‌రామమ్‌గూడలో నివాసం ఉంటున్న అంకిత్ హౌజ్ కీపర్‌గా పని చేస్తుండగా.. బిందు వనస్థలిపురంలో నివాసం ఉంటున్నట్లు గుర్తించారు. అయితే బిందుకు పెళ్లై అప్పటికే ముగ్గురు పిల్లలు ఉండగా.. అంకిత్‌తో వివాహేతర సంబంధం పెట్టుకున్నట్లు సమాచారం. అంకిత్ ఒక్కడే కాకుండా మరో యువకుడితోనూ బిందు లవ్ ట్రాక్ నిడిపినట్లు పోలీసులు ప్రాథమిక విచారణలో గుర్తించారు.

ఈ నెల 8న బిందును ఎల్బీనగర్ నుంచి అంకిత్ నానక్‌రామ్‌గూడకు తీసుకొచ్చాడు. అక్కడే ఆమెను తన స్నేహితుల రూమ్‌లో ఉంచారు. అయితే ఆ తర్వాత గచ్చిబౌలిలో అకింత్ అదృశ్యమైనట్లు పోలీసు కేసు నమోదైంది. అటు వనస్థలిపురంలోనూ బిందు మిస్సింగ్ అయినట్లు కేసు నమోదు చేశారు. మంగవారం నార్సింగి పరిధిలోని గుట్టల వద్ద ఇద్దరి మృతదేహాలు లభ్యమయ్యాయి. వీరిద్దరూ సన్నిహితంగా ఉండటం చూసిన మరో యువకుడు కిరాతకంగా హత్య చేసి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. మరో యువకుడి సాయంతో అంకిత్, బిందులను హత్య చేసినట్లు భావిస్తున్నారు.

# విద్యామండలి కీలక ప్రకటన విడుదల

హైదరాబాద్: తెలంగాణ ఉన్నత విద్యామండలి కీలక ప్రకటన విడుదల చేసింది. 2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించి ఆయా కోర్సుల్లో ప్రవేశాల నిమిత్తం నిర్వహించే ప్రవేశ పరీక్షల తేదీలను ఖరారు చేసింది. ఈ మేరకు పరీక్ష తేదీలను ఉన్నత విద్యామండలి వెల్లడించింది. బీఈ, బీటెక్, బీ ఫార్మసీ, ఫార్మ్ డీ వంటి కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టీజీ ఎప్‌సెట్ పరీక్షలను ఏప్రిల్, మే నెలలో నిర్వహించనున్నారు. అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సులకు సంబంధించి ఏప్రిల్ 29, 30 తేదీల్లో, ఇంజినీరింగ్ కోర్సులకు మే 2 నుంచి 5వ తేదీ వరకు కంప్యూటర్ బేస్డ్ విధానంలో నిర్వహించనున్నారు. టీజీ ఈసెట్ ప్రవేశ పరీక్షను మే 12, టీజీ ఎడ్‌సెట్‌ను జూన్ 1, టీజీ లాసెట్, ఎల్ఎల్ఎం కోర్సులకు జూన్ 6, ఐసెట్ పరీక్షలను జూన్ 8, 9 తేదీల్లో, టీజీ పీజీఈసెట్ పరీక్షలను జూన్ 16 నుంచి 19 వరకు, టీజీ పీఈసెట్ ప్రవేశ పరీక్షలను జూన్ 11 నుంచి 14 వరకు నిర్వహించనున్నట్లు ఉన్నత విద్యామండలి ప్రకటించింది.

# సంక్రాంతి పండగంటే..పందాలేనా ..!

సంక్రాంతి క్రమంగా కళావిహీనం అవుతుందా అన్న ఆందోళన కలుగుతోంది. పందాలు, తాగుడు, జూదాలు ఇవే సంక్రాంతి అన్నట్లుగా పండగలు సాగుతున్నాయి. ముఖ్యంగా గోదావరి జిల్లాల్లో ఏటా వివిధ రకాల పందాలు యధావిధిగా సాగాయి. కోడి పందాలు,జూదాలు సాగాయి. మద్యం ఏరులై పారింది. తెలంగాణ లో సైతం మద్యం ఏరులై పారింది. మటన్ చికెన్ ధరలకు రెక్కలు వచ్చాయి. ఏటేటా సంక్రాంతికి ధరలు పెరుగుతూనే ఉన్నాయి. కోళ్లు, గొర్లు, మేకల పెంపకం తగ్గడంతో పాటు ఉత్పత్తి తగ్గుతూ వస్తోంది. దీంతో ధరలు పెరుగుతున్నాయి. పంటలు, జంతువుల పెంపకంపై ఆసక్తి తగ్గుతోంది. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఉద్యోగాల వైపు చూస్తున్నారు. అలా కాకుండా సొంతంగా వ్యాప్యారం చేసుకోవాలన్న స్పృహ కోల్పోతున్నారు. దీంతో తినేవారు ఎక్కువై..ఉత్పత్తి చేసే వారు తగ్గుతున్నారు. ఈ రంగంలో ఉపాధికి అవకాశాలు ఉన్నా..యువత దృష్టి సారించడం లేదు. ఇదిలావుంటే ప్రజల్లో మాత్రం సంక్రాంతి జోష్ తగ్గలేదు. ప్రతి ఒక్కరూ గ్రామాలకు తరలారు. దీంతో తెలుగు పల్లెలు సందడిగా మారాయి. బస్సులు కిటకిటలాడాయి. సొంతవాహనాలు రోడ్డెక్కాయి. అయినా రైల్కు, బస్సుల్లో చోటు దొరకలేదు. ప్రైవేట్ వాహనాదారులు బాగా సంపాదించారు. సంక్రాంతి తెలుగువారి పెద్ద పండగ. పండగ సందడితో ప్లలెలు శోభాయమానంగా రూపుదిద్దుకున్నాయి. సంక్రాంతి అంటే రంగవల్లులు, గొబ్బెమ్మలు, గంగిరెద్దులు, హరిదాసులు, భోగి మంటలు, పిండి వంటలు సందడిగా కనిపించింది. సంక్రాంతి పండగ సంప్రదాయ కళలకు, సాంస్కృతిక కార్యక్రమాలకు, గ్రామీణ క్రీడలకు నెలవు. ఇటువంటి సరదాల పండగలో వేల కోట్ల రూపాయలు చేతులు మారే భయంకర జూదం ఏటికేడు కొత్త పుంతలు తొక్కుతూ స్థిరపడుతుండటం ఆందోళన కలిగిస్తుంది. ఇలాంటి జూదాలతో కలగలపి ఉన్న కోడిపందాలకు పాలకులు అండదండగా నిలవడం,పలువురు ప్రత్యక్షంగా పాల్గొనడం, నిర్వహించడం ఆందోళన కలిగిస్తోంది. ఏటా గోదావరి జిల్లాల్లో ఇది అధికంగా కనిపిస్తోంది. కోర్టు ఆర్డర్లు, పోలీస్ ఆంక్షలు ఏవీ పనిచేయడం లేదు. ఎవరు అధికారంలో ఉన్నా ఆనవాయితీ మరింత జోరుగా కొనసాగడం ఆవేదనకు గురి చేస్తుంది. కోర్టు ఆదేశాలు, చట్టాలు, పోలీస్ నిఘా ఇవేవీ భారీ జూదానికి అడ్డు కాకపోవడం ఆశ్చర్య పరుస్తున్నది.

# క్షీణించిన రూపాయి విలువ

భారత కరెన్సీ సరికొత్త ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయికి పతనమైంది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 0.4 పైసలు క్షీణించి రూ.86.39 వద్ద ముగిసింది. ంతర్జాతీయంగా డాలర్ బలపడటంతోపాటు అమెరికాలో ఉద్యోగ కల్పన పెరగడంతో రూపాయి విలువ మరింత పడిపోయింది.

భారత కరెన్సీ సరికొత్త ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయికి పతనమైంది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 0.4 పైసలు క్షీణించి రూ.86.39 వద్ద ముగిసింది. అంతర్జాతీయంగా డాలర్ బలపడటంతోపాటు అమెరికాలో ఉద్యోగ కల్పన పెరగడంతో రూపాయి విలువ మరింత పడిపోయింది. అదేవిధంగా అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్ల తగ్గింపు అంచనాలతో డాలర్ బలపడుతున్నది. గత నెలలో కొత్తగా 2.56 లక్షల మందికి ఉద్యోగాల కల్పన జరిగిందని యూఎస్ నాన్‌ఫార్మ్ పేరోల్స్ డాటా వెల్లడించింది. సర్వీస్ సెక్టార్, తయారీ రంగంలో 1.60 లక్షల ఉద్యోగాలను మాత్రమే కొత్తగా సృష్టించే అవకాశం ఉందని అంచనా వేసినప్పటికీ.. దానికి అదనంగా మరో ఉద్యోగాలు కల్పించడం కూడా డాలర్ బలపడటానికి కారణంగా మార్కెట్ వర్గాలు పేర్కొన్నాయి.

దీనికితోడు అమెరికా ట్రెజరీలకు ప్రాధాన్యం ఇస్తున్న విదేశీ ఇన్వెస్టర్లు భారత ఈక్విటీ మార్కెట్ల నుంచి నిధులను ఉపసంహరించుకుంటున్నారు. ఇది మూలధన ప్రవాహానికి దారితీసింది. ఈ ఒక్క నెలలోనే విదేశీ పెట్టుబడిదారులు భారత స్టాక్ మార్కెట్ల నుంచి 4 బిలియన్ డాలర్లను ఉపసంహరించుకున్నారు. దీంతో రూపాయిపై మరింత ఒత్తిడి పెరుగుతున్నది. అదేవిధంగా ట్రంప్ మరో వారం రోజుల్లో అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకోనున్నారు. అధికారంలోకి వచ్చీరాగానే వాణిజ్యానికి సంబంధించి కఠిన చర్యలు తీసుకుంటారనే అంచనాలు కూడా తోడవడంతో డాలర్ విలువ పెరుగుతూ వస్తున్నది. కాగా, గత మూడు నెలలుగా రూపాయి పతనం కొనసాగుతున్నది. రూపాయి క్షీణత మరికొన్ని రోజులు ఇలాగే కొనసాగే అవకాశం ఉందని, మార్చి నాటికి రూ.88కి పడిపోతుందని ఫారెన్ ఎక్స్ఛేంజ్ గ్లోబల్ హెడ్ బ్రాడ్ బెచెల్ అన్నారు.




# కుప్పకూలిన స్టాక్ మార్కెట్‌లు..

సెన్సెక్స్, నిఫ్టీ భారీగా పతనం దేశీయ స్టాక్ మార్కెట్లు ఇవాళ ట్రేడింగ్ ప్రారంభంలోనే కుప్పకూలాయి. వరుసగా నాలుగోరోజు మార్కెట్‌లు నష్టపోయాయి. అన్ని సెక్టార్లలో అమ్మకాల ఒత్తిడితో సెన్సెక్స్ నిఫ్టీ 50 భారీగా పతనమయ్యాయి. దేశీయ స్టాక్ మార్కెట్లు ఇవాళ ట్రేడింగ్ ప్రారంభంలోనే కుప్పకూలాయి. వరుసగా నాలుగోరోజు మార్కెట్‌లు నష్టపోయాయి. అన్ని సెక్టార్లలో అమ్మకాల ఒత్తిడితో సెన్సెక్స్ నిఫ్టీ 50 భారీగా పతనమయ్యాయి. బీఎస్ఈ సూచీ సెన్సెక్స్ 800 పాయింట్లకుపైగా క్షీణించి 76,500కు పడిపోయింది. ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ కూడా 23,172 పాయింట్లకు దిగి వచ్చింది.

మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ సెగ్మెంట్లు తీవ్ర అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కోవడంతో సూచీలపై ప్రతికూల ప్రభావం పడింది. బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ విలువ 5 నిమిషాల్లోనే రూ.5 లక్షల కోట్లు ఆవిరై రూ.430 లక్షల కోట్ల నుంచి రూ.425 లక్షల కోట్లకు పడిపోయింది. గత నాలుగు సెషన్లలో చూస్తే ఇన్వెస్టర్ల సంపద ఏకంగా రూ.17 లక్షల కోట్లు ఆవిరైంది. ఇవాళ స్టాక్ మార్కెట్ల భారీ నష్టాలకు కొన్ని ముఖ్యమైన కారణాలున్నాయని నిపుణులు చెబుతున్నారు.

చమురు ధరలు..

అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు గత మూడు నెలల్లోనే గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. అమెరికా ఆంక్షలు రష్యా చమురు సరఫరాపై ప్రభావం చూపే అవకాశం ఉందని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. భారత్, చైనా దేశాలకు రష్యా అధిక చమురును సరఫరా చేస్తోంది. రష్యా లక్ష్యంగా జో బైడెన్ చమురు, గ్యాస్ సరఫరాపై ఆంక్షలు విధించారు.

రూపాయి పతనం

అమెరికా డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ ఆల్ టైమ్ కనిష్ఠస్థాయికి అంటే రూ.86.27 కు పడిపోయింది. ముడి చమురు ధరలు పెరగడం, డాలర్ బలపడటం మార్కెట్లపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతోంది.

ట్రంప్ విధానాలపై అనిశ్చితి

అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ జనవరి 20న బాధ్యతలు చేపట్టనున్నారు. భారత్, చైనా సహా ఇతర దేశాలు లక్ష్యంగా ఆయన టారిఫ్‌లు విధించే అవకాశం ఉందని ఆందోళనలు ఉన్నాయి. అయితే ఇది కచ్చితంగా జరుగుతుందని చెప్పే పరిస్థితి లేదు. ఒకవేళ టారిఫ్‌లు పెంచితే మాత్రం ఆసియా ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం తప్పదు.

ఫారెన్ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు 2025లో జనవరి 10వ తేదీవరకే రూ.21,350 కోట్ల విలువచేసే షేర్లను విక్రయించారు. డిసెంబర్‌లో రూ.16,982 కోట్లతో పోల్చితే అధికంగా విక్రయాలు జరిపారు. అక్టోబర్ నుంచి వారు వరుసగా విక్రయాలు జరుపుతూనే ఉన్నారు.




# ఆరోగ్య బీమా క్లెయిములు కొత్త మార్గదర్శకాలు తెలుసా..!

ప్రస్తుతం ప్రతీ ఒక్కరికీ ఆరోగ్య బీమా ఎంత అవసరం? అనేది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మారిన జీవన ప్రమాణాలు, పెరుగుతున్న కాలుష్యం, పుట్టుకొస్తున్న వైరస్‌లు.. అన్నీ కలిసి అనారోగ్య సమస్యల వలయంలోకి అందర్నీ నెట్టేస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో నిజంగా హెల్త్ ఇన్సూరెన్స్ కొండంత ధైర్యమే. అందుకే అంతా ఆరోగ్య బీమాకు ఇంతలా ప్రాధాన్యాన్నిస్తున్నారు.

రెండేండ్లుగా ఏటా ప్రీమియంలనూ చెల్లిస్తున్నాడు. ఇంతలో తన కుమారుడికి అనారోగ్య సమస్య వచ్చింది. వెంటనే హెల్త్ ఇన్సూరెన్స్ ఉంది కదా.. అన్న ధైర్యంతో సమీపంలోని ఓ పెద్ద కార్పొరేట్ దవాఖానలో చేర్చాడు. కానీ చికిత్స జరుగుతుండగా.. బీమా క్లెయిమ్ తిరస్కరణకు గురైంది. సరైన పత్రాలు లేవంటూ బీమా సంస్థ చెప్పింది. అన్ని పత్రాలను సమర్పించినా ఈ రకమైన సమాధానం రావడం ప్రదీప్‌ను ఎంతగానో నిరాశపర్చింది. ఏం చేయాలో తెలియక అయోమయంలోపడ్డ ప్రదీప్‌ను ఆసుపత్రి బిల్లులు ఇంకింత ఆందోళనలోకి నెట్టాయి. ఈ పరిస్థితి మనలో చాలామందికి ఎదురయ్యే ఉంటుంది. అందుకే ఇలాంటి కేసుల్లో ఐఆర్‌డీఏఐ కొత్త మార్గదర్శకాలను తీసుకొచ్చింది. మరి అవేంటో తెలుసా..

ప్రస్తుతం ప్రతీ ఒక్కరికీ ఆరోగ్య బీమా ఎంత అవసరం? అనేది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మారిన జీవన ప్రమాణాలు, పెరుగుతున్న కాలుష్యం, పుట్టుకొస్తున్న వైరస్‌లు.. అన్నీ కలిసి అనారోగ్య సమస్యల వలయంలోకి అందర్నీ నెట్టేస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో నిజంగా హెల్త్ ఇన్సూరెన్స్ కొండంత ధైర్యమే. అందుకే అంతా ఆరోగ్య బీమాకు ఇంతలా ప్రాధాన్యాన్నిస్తున్నారు. అయితే పెరుగుతున్న క్లెయిముల్లో ఎక్కువగా తిరస్కరణకు గురవుతుండటం కనిపిస్తున్నది. వీటన్నింటినీ పరిశీలించిన బీమా రంగ రెగ్యులేటర్ ఐఆర్‌డీఏఐ.. కొన్ని మార్గదర్శకాలను విడుదల చేసింది. అవి ఏం చెప్తున్నాయో తెలుసుకుందాం.

ఇదీ సంగతి..

గత ఏడాది పాలసీదారుల ప్రయోజనాల రక్షణార్థం ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐఆర్‌డీఏఐ) తెచ్చిన మార్గదర్శకాలు.. డాక్యుమెంటేషన్ అవసరాలను చాలా సులభతరం చేసింది. దీంతో పాలసీదారులపై అనవసరపు పత్రాలను సమీకరించే భారం తగ్గిందని చెప్పవచ్చు. అయినప్పటికీ కావాల్సిన డాక్యుమెంట్లు లేవని బీమా సంస్థలు మీ ఆరోగ్య బీమా క్లెయిమ్‌ను తిరస్కరిస్తే.. ఏం చేయాలో ఐఆర్‌డీఏఐ తమ మార్గదర్శకాల్లో స్పష్టంగా పేర్కొన్నది. క్లెయిమ్‌లో మీకున్న న్యాయపరమైన హక్కులనూ తెలియజేసింది. వాటిలో.. కావాల్సిన డాక్యుమెంట్లు లేవని, లేదా క్లెయిమ్ ఆలస్యమైందన్న కారణంతో బీమా సంస్థ పాలసీదారుల అభ్యర్థనను తిరస్కరించరాదు. ఒకవేళ క్లెయిమ్‌ను తిరస్కరిస్తే బీమా కంపెనీలు అందుకుగాను లిఖితపూర్వక వివరణను పాలసీదారులకు ఇవ్వాలి. క్లెయిమ్ నిరాకరణకు బీమా సంస్థ చూపిన కారణాలు పాలసీ నిబంధనలకు లోబడే ఉన్నాయా? అని పాలసీదారులు తెలుసుకోవచ్చు. తద్వారా తప్పిదాలను సరిదిద్దుకోవచ్చు. నేరుగా క్లెయిమ్‌కు కావాల్సిన ప్రధాన డాక్యుమెంట్లను మాత్రమే బీమా సంస్థలు పాలసీదారుల నుంచి కోరవచ్చు. పాలసీని జారీ చేసేటప్పుడు ప్రామాణిక సూచనల్ని తప్పక చేయాలి.

# త్రైమాసిక ఫలితాలపై ఆధారం




దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాల్లో కొట్టుమిట్టాడుతున్నాయి. కొత్త ఏడాదిలో మదుపరులు పెట్టుబడుల ఉపసంహరణలకే పెద్దపీట వేస్తున్నారు. ఇటీవలి ఒడిదొడుకులు దీనికి రుజువు. ఈ క్రమంలోనే అంతకుముందు వారం ముగింపుతో చూస్తే గత వారం బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 1,844.20 పాయింట్లు లేదా 2.32 శాతం క్షీణించి 77,378.91 వద్ద నిలిచింది. దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాల్లో కొట్టుమిట్టాడుతున్నాయి. కొత్త ఏడాదిలో మదుపరులు పెట్టుబడుల ఉపసంహరణలకే పెద్దపీట వేస్తున్నారు. ఇటీవలి ఒడిదొడుకులు దీనికి రుజువు. ఈ క్రమంలోనే అంతకుముందు వారం ముగింపుతో చూస్తే గత వారం బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 1,844.20 పాయింట్లు లేదా 2.32 శాతం క్షీణించి 77,378.91 వద్ద నిలిచింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 573.25 పాయింట్లు లేదా 2.38 శాతం పతనమై 23,431.50 దగ్గర స్థిరపడింది. దీంతో ఈ వారం కూడా ట్రేడింగ్‌లో ఒడిదొడుకులకు ఆస్కారముందని మెజారిటీ నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024–25) మూడో త్రైమాసికానికి (అక్టోబర్–డిసెంబర్)గాను ఆయా సంస్థలు ప్రకటించే ఆర్థిక ఫలితాలు మార్కెట్లను నడిపిస్తాయన్న అభిప్రాయాలూ ఉన్నాయి. ఇక డాలర్‌తో పోల్చితే అంతకంతకూ పడిపోతున్న రూపాయి మారకం విలువ.. మార్కెట్ లాభాలను ఆవిరిచేస్తున్నది. దీంతో రూపీ పెరిగితే మార్కెట్లకు కలిసిరానున్నది. అలాగే గ్లోబల్ స్టాక్ మార్కెట్ల తీరుతెన్నులు, విదేశీ మదుపరుల పెట్టుబడులు, ముడి చమురు ధరలు, అంతర్జాతీయ పరిణామాలూ ముఖ్యమే. కాగా, అమ్మకాల ఒత్తిడి కనిపిస్తే నిఫ్టీకి 23,100 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 22,800 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. అయితే సూచీలు పరుగందుకుంటే ఈ వారం నిఫ్టీ 23,800–24,100 స్థాయికి వెళ్లవచ్చని కూడా చెప్తున్నారు.

> **నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 573.25 పాయింట్లు లేదా 2.38 శాతం పతనమై 23,431.50 దగ్గర స్థిరపడింది. దీంతో ఈ వారం కూడా ట్రేడింగ్‌లో ఒడిదొడుకులకు ఆస్కారముందని మెజారిటీ నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024–25) మూడో త్రైమాసికానికి (అక్టోబర్–డిసెంబర్)గాను ఆయా సంస్థలు ప్రకటించే ఆర్థిక ఫలితాలు మార్కెట్లను నడిపిస్తాయన్న అభిప్రాయాలూ ఉన్నాయి.**

# కార్చిచ్చు వేళ అందినకాడికి దోచుకుంటున్న దొంగలు..



అమెరికాలో కార్చిచ్చు బీభత్సం సృష్టిస్తోంది. ఈ వైల్డ్‌ఫైర్ కారణంగా అమెరికాలోని సంపన్నుల నగరంగా పేరొందిన లాస్ ఏంజెల్స్ మరభూమిని తలపిస్తోంది. బీభత్సం సృష్టిస్తోంది. ఈ వైల్డ్‌ఫైర్ కారణంగా అమెరికాలోని సంపన్నుల నగరంగా పేరొందిన లాస్ ఏంజెల్స్ మరభూమిని తలపిస్తోంది. ఖరీదైన ఇళ్లు, కార్లు, విలువైన సామగ్రి మంటల్లో కాలిబూడిదవుతున్నాయి. చాలా మంది ధనవంతులు, సెలబ్రిటీలు తమ సామాన్లు, కార్లను ఇళ్లలోనే వదిలేసి బతుకుజీవుడా అంటూ సురక్షిత ప్రాంతాలకు తరలిపోతున్నారు. ఈ విపత్తును కొందరు అవకాశంగా చేసుకొని దోపిడీలకు పాల్పడుతుండటం ప్రస్తుతం హాట్‌టాపిక్‌గా మారింది.

బిలియనీర్లు, హాలీవుడ్ స్టార్స్ వదిలేసి వెళ్లిన ఇళ్లను దోపిడీ దొంగలు దోచుకుంటున్నారు. ఇప్పుడు స్థానిక పోలీసులకు ఇది ఓ సవాల్‌గా మారింది. కార్చిచ్చు కారణంగా జనాలను రక్షించడంతోపాటు ఇటు దొంగతనాలను అరికట్టాల్సి రావడంతో తలలు పట్టుకుంటున్నారు. ఇప్పటి వరకూ దొంగతనాలకు పాల్పడుతున్న 29 మందిని అరెస్ట్ చేశారు. అందులోని ఓ వ్యక్తి పోలీసుల నుంచి తప్పించుకునేందుకు ఏకంగా అగ్నిమాపక సిబ్బంది వేషం ధరించి మరీ దొంగతనాలకు పాల్పడుతున్నట్లు గుర్తించారు. వారందరినీ అరెస్ట్ చేశారు. దొంగతనాలను అరికట్టేందుకు షరీఫ్ డిపార్ట్‌మెంట్ గస్తీలను నిర్వహిస్తోంది.

**24కు పెరిగిన కార్చిచ్చు మృతులు**

వేగంగా వీస్తున్న గాలులతో మంటలు కొత్త ప్రాంతాలకు వ్యాపిస్తున్నాయి. దీంతో వేలాది ఇండ్లు కాలి బూడిదవుతున్నాయి. లక్షల కోట్ల రూపాయల ఆస్తి నష్టం వాటిల్లుతోంది. ప్రాణనష్టం సైతం క్రమంగా పెరుగుతోంది. ఇప్పటి వరకూ అందిన సమాచారం ప్రకారం.. కార్చిచ్చులో మరణించిన వారి సంఖ్య 24కు పెరిగింది. మరణించిన వారిలో అత్యధికంగా ఏటోన్ ఫైర్‌లోనే 16 మంది కాగా, పాలిసేడ్స్‌లో 8 మంది ఉన్నారు. మరణాల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఇక ఈ అగ్ని ప్రమాదాల్లో సుమారుగా 16 మంది తప్పిపోయినట్లు స్థానిక మీడియా నివేదించింది. మంటల ధాటికి ఇప్పటి వరకూ 12,000 నిర్మాణాలు అగ్నికి ఆహుతయ్యాయి. అంతేకాదు, పాలిసేడ్స్‌లో 23,707, ఏటోన్‌లో 14,117ఎకరాలు, కెన్నెత్‌లో 1,052, ముర్సెట్‌లో 779 ఎకరాలు దగ్ధమైనట్లు పేర్కొంది.



# భూ కేంద్రంలో మరో పొర.. ఆ రహస్య నిర్మాణం ఏమై ఉంటుంది?

భూమి అనేక పొరలతో కూడిన అంతుబట్టని అద్భుత నిర్మాణం. అత్యంత సంక్లిష్టమైన ఈ నిర్మాణాన్ని సైంటిస్టులు ప్రధానంగా నాలుగు (క్రస్ట్, మాంటెల్, ఔటర్ కోర్, ఇన్నర్ కోర్) పొరలుగా విడగొట్టారు. నాలుగు కాదు..ఐదో పొర కూడా ఉందని గత కొంత కాలంగా ఆస్ట్రేలియన్ నేషనల్ యూనివర్సిటీ సైంటిస్టులు చెబుతున్నారు.

భూమి అనేక పొరలతో కూడిన అంతుబట్టని అద్భుత నిర్మాణం. అత్యంత సంక్లిష్టమైన ఈ నిర్మాణాన్ని సైంటిస్టులు ప్రధానంగా నాలుగు (క్రస్ట్, మాంటెల్, ఔటర్ కోర్, ఇన్నర్ కోర్) పొరలుగా విడగొట్టారు. నాలుగు కాదు..ఐదో పొర కూడా ఉందని గత కొంత కాలంగా ఆస్ట్రేలియన్ నేషనల్ యూనివర్సిటీ సైంటిస్టులు చెబుతున్నారు.

అయితే ఇందుకు సంబంధించి శాస్త్రీయ ఆధారాలు లభ్యమయ్యాయని వారి పరిశోధన పేర్కొన్నది. 'జర్నల్ ఆఫ్ జియోగ్రఫికల్ రీసెర్చ్' ప్రచురితమైన కథనం ప్రకారం, భూమి పొరల్లో కేంద్ర భాగమైన 'ఇన్నర్ కోర్'లో అదనంగా మరో పొర ఉందని శాస్త్రవేత్తల పరిశోధన చెబుతున్నది. ఇన్నర్ కోర్ లోతుల్లో ఉన్న మరో పొర ఇనుము–నికెల్ లోహ మిశ్రమంతో కూడి ఉందని గుర్తించారు. భూకంపం సంభవించాక.. శక్తి తరంగాలు, భూకంప తరంగాలు భూమిలో ఎలా ప్రయాణిస్తున్నాయన్న దానిపై సైంటిస్టులు అధ్యయనం చేస్తున్నారు.

ఈ తరంగాలు వేర్వేరు దిశల్లో వేర్వేరు వేగాలతో పయనిస్తున్న సంగతిని గుర్తించారు. అంతర్గత కేంద్రం (కోర్)లో ఒకటికి బదులు రెండు పొరలు ఉండటం వల్లే ఇది సాధ్యమవుతుందని సైంటిస్టులు చెబుతున్నారు. మానవులు సహా జంతు జీవ జాలమంతా నివసిస్తున్న బయట పొరను 'క్రస్ట్'గా పిలుస్తారు. దీని కింద ఉన్నది 'మాంటిల్'. ఇక భూమి కేంద్ర భాగాన్ని 'కోర్'గా పేర్కొన్నారు. దీనిని ఇన్నర్, ఔటర్..అనే రెండు భాగాలుగా విడగొట్టారు. భూ అయస్కాంత శక్తి ఇక్కడి నుంచే ఉత్పత్తి అవుతున్నది.

# పాకిస్థాన్‌కు జాక్‌పాట్!



ప్రపంచంలోని అత్యంత పురాతన నాగరికతల్లో ఒకటైన సింధు లోయ నాగరికతలో అంతర్భాగమైన చారిత్రక సింధు నది ఇప్పుడు స్వర్ణ గంగగా మారింది. ఈ నది ఇప్పుడు పాకిస్థాన్‌కు బంగారు రాశులిచ్చే కల్పవల్లిగా మారింది.

ప్రపంచంలోని అత్యంత పురాతన నాగరికతల్లో ఒకటైన సింధు లోయ నాగరికతలో అంతర్భాగమైన చారిత్రక సింధు నది ఇప్పుడు స్వర్ణ గంగగా మారింది. ఈ నది ఇప్పుడు పాకిస్థాన్‌కు బంగారు రాశులిచ్చే కల్పవల్లిగా మారింది. ఈ నదిలో ఎవరూ ఊహించనంత బంగారు నిక్షేపాలు దాగి ఉన్నట్టు పాక్ మీడియా ఇటీవల వెల్లడించింది. వాటి విలువ పాకిస్థాన్ కరెన్సీలో రూ.60 వేల కోట్లు (భారత కరెన్సీలో దాదాపు రూ.18,500 కోట్లు) ఉండవచ్చని మీడియా కథనాలు వెలువడ్డాయి.

పంజాబ్ ప్రావిన్సులో ప్రవహించే సింధు నదిలో బంగారంతోపాటు ఇతర విలువైన ఖనిజ నిక్షేపాలు ఉన్నట్టు పత్రికలు తెలిపాయి. పాకిస్థాన్‌కు ఉత్తరం వైపున ఉన్న హిమాలయాల నుంచి వేగంగా వస్తున్న నదీ ప్రవాహంలోకొట్టుకువస్తున్న బంగారు రేణువులు నది ఒడ్డుకు చేరుకుంటున్నాయని పత్రికలు తెలిపాయి. హిమాలయాల నుంచి సింధు నది రవాణా చేస్తున్న బంగారు నిల్వలు దాదాపు 32.6 మెట్రిక్ టన్నులు ఉంటాయని పాకిస్థాన్‌కు చెందిన పార్లమెంట్ టైమ్స్ దినపత్రిక వెల్లడించింది. ఈ బంగారు నిక్షేపాలు 32 కిలోమీటర్లు విస్తరించి ఉన్నాయని తెలిపింది.

# ఏఐ రోబో గర్ల్‌ఫ్రెండ్..

## మగవారి ఒంటరితనాన్ని దూరం చేస్తుందట!

హాలీవుడ్ సైన్స్ ఫిక్షన్ మూవీ 'హర్'ను తలపిస్తూ అమెరికా టెక్ కంపెనీ ఏఐ రోబో గర్ల్‌ఫ్రెండ్‌ను తీసుకొచ్చింది. దీని ధర కేవలం రూ.1.5 కోట్లు(సుమారుగా 1,75,000 డాలర్లు). అచ్చు గుద్దినట్టు మనుషులను పోలి ఉండటమే కాదు, మనిషిని..రోబోను వేరు చేయలేనంతగా ఇది మనుషుల్లో కలిసిపోతుందట.

హాలీవుడ్ సైన్స్ ఫిక్షన్ మూవీ 'హర్'ను తలపిస్తూ అమెరికా టెక్ కంపెనీ ఏఐ రోబో గర్ల్‌ఫ్రెండ్‌ను తీసుకొచ్చింది. దీని ధర కేవలం రూ.1.5 కోట్లు(సుమారుగా 1,75,000 డాలర్లు). అచ్చు గుద్దినట్టు మనుషులను పోలి ఉండటమే కాదు, మనిషిని..రోబోను వేరు చేయలేనంతగా ఇది మనుషుల్లో కలిసిపోతుందట. పురుషుల ఒంటరితనాన్ని దూరం చేయగల సహచరిణిగా ఈ రోబో ఉండగలదని దీన్ని తయారుచేసిన 'రియల్ బోటిక్స్' కంపెనీ చెబుతున్నది.

లాస్ వెగాస్‌లో జరుగుతున్న '2025–కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్' షోలో తాము అభివృద్ధి చేసిన 'ఆరియా' రోబో గర్ల్‌ఫ్రెండ్‌ను రియల్‌బోటిక్స్ ఆవిష్కరించింది. దీని గురించి కంపెనీ సీఈవో ఆండ్రూ కిగ్వేల్ మాట్లాడుతూ, 'పురుషుల ఒంటరితనాన్ని దూరం చేయగలిగేది, మనుషుల నుంచి వేరు చేయలేని విధంగా ఉండేలా ఓ రోబోను తీసుకురావాలనుకున్నాం' అని అన్నారు. ఇంతవరకు ఎవ్వరూ చేయని విధంగా భావోద్వేగాలను పంచుకునే ఒక రియలిస్టిక్ రోబోను తయారుచేశామని ఆయన అన్నారు. సహచరణిగా 'ఆరియా' కొంత మందికి మనోహరమైనది, మరికొంత మందికి భయంకరమైనదని కిగ్వేల్ చమత్కరించారు.

# అమెరికా వలసదారుల దేశం




అమెరికా ఒక వలసదారుల దేశమని, ఇక్కడ చట్టబద్ధమైన వలసలకు విస్తృత మద్దతు ఉందని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ దేశీయ విధానాల సలహాదారు, భారత సంతతి అమెరికన్ నీరా టాండన్ పేర్కొన్నారు.

అమెరికా ఒక వలసదారుల దేశమని, ఇక్కడ చట్టబద్ధమైన వలసలకు విస్తృత మద్దతు ఉందని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ దేశీయ విధానాల సలహాదారు, భారత సంతతి అమెరికన్ నీరా టాండన్ పేర్కొన్నారు. భారతీయులు ఎక్కువగా పొందే హెచ్1బీ వీసాలపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్న నేపథ్యంలో పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు. 'అమెరికా ఒక వలసవాద దేశం. ఇక్కడ చట్టబద్ధమైన వలసలకు విస్తృత మద్దతు ఉందనే విషయాన్ని వలస విధానంపై జరుగుతున్న చర్చలో విస్మరిస్తున్నారు' అని ఆమె పేర్కొన్నారు. 'భారతీయ అమెరికన్లపై ప్రదర్శిస్తున్న ద్వేషంపై నేను స్పందించినప్పుడు నాపైనా ద్వేషపూరిత ట్వీట్లు చేశారు. నేను భారత్‌కు తిరిగి వెళ్లిపోవాలని మాట్లాడుతున్నారు. భారతీయ అమెరికన్లను లక్ష్యంగా చేసుకొని కొందరు మాటల దాడి చేస్తుంటే ట్రంప్ మౌనం పాటించడం సరికాదు. భారత అమెరికన్లు, ప్రత్యేకించి రిపబ్లికన్ పార్టీలో ఉన్నవారు ఈ ద్వేషానికి వ్యతిరేకంగా గళమెత్తాలి' అని ఆమె అన్నారు.

> **'అమెరికా ఒక వలసవాద దేశం. ఇక్కడ చట్టబద్ధమైన వలసలకు విస్తృత మద్దతు ఉందనే విషయాన్ని వలస విధానంపై జరుగుతున్న చర్చలో విస్మరిస్తున్నారు' అని ఆమె పేర్కొన్నారు. 'భారతీయ అమెరికన్లపై ప్రదర్శిస్తున్న ద్వేషంపై నేను స్పందించినప్పుడు నాపైనా ద్వేషపూరిత ట్వీట్లు చేశారు. నేను భారత్‌కు తిరిగి వెళ్లిపోవాలని మాట్లాడుతున్నారు.**

# హార్దిక్ పాండ్యాతో డేటింగ్..?



క్రికెటర్ హార్దిక్ పాండ్యా స్టార్ నటి జాన్వీ కపూర్ డేటింగ్‌లో ఉన్నారంటూ సోషల్ మీడియాలో తెగ ప్రచారం జరుగుతోంది. క్రికెటర్ హార్దిక్ పాండ్యా స్టార్ నటి జాన్వీ కపూర్ డేటింగ్‌లో ఉన్నారంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. అందుకు కారణం ఇద్దరూ చనువుగా ఉన్న ఫొటోలు వైరల్ కావడమే. వీరిద్దరూ కలిసి ఇటీవలే మాల్దీవుల్లో విహరించినట్లు ఆ ఫొటోలను బట్టి తెలుస్తోంది. జాన్వీ-పాండ్యా సముద్ర తీరంలో విహరిస్తూ, సన్నిహితంగా కనిపించారు. హార్దిక్ జాన్వీ పీకల్లోతు ప్రేమలో ఉన్నారంటూ మాట్లాడుకోవడం మొదలు పెట్టారు. దీంతో రంగంలోకి దిగిన నేషనల్ మీడియా ఫ్యాక్ట్ చెక్ నిర్వహించగా అసలు విషయం బయటపడింది. ఈ ఫొటోలు నిజం కాదని తేల్చింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో క్రియేట్ చేసినవిగా తేల్చింది. దీంతో వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారంటూ వచ్చిన వార్తలు కేవలం పుకార్లు మాత్రమే అని స్పష్టమైంది. కాగా, హార్దిక్ పాండ్యా ఇటీవలే తన భార్య నటాషా స్టాంకోవిక్‌తో విడాకులు తీసుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం తన దృష్టిమొత్తం కెరీర్‌పైనే పెట్టాడు. ఇక జాన్వీ కపూర్ వరుస బాలీవుడ్ ప్రాజెక్టులతోపాటు టాలీవుడ్ సినిమాలతో బిజీగా మారిపోయింది.




# ఈ సారి మెగాసంక్రాంతి లేనట్టే?



మెగాస్టార్ చిరంజీవి తాజాగా ఢిల్లీకి పయనమయ్యారు. ఢిల్లీలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తన నివాసంలో సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నారు. ట్రెడిషనల్ సంక్రాంతి పొంగల్ సెలెబ్రేషన్స్ అంటూ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా హాజరు కాబోతోన్నారు. అంటే ఈ సారి మెగా సంక్రాంతి ఉండకపోవచ్చని తెలుస్తోంది. మెగాస్టార్ చిరంజీవి ప్రతీ సంక్రాంతిని బెంగళూరులోని తమ ఫాం హౌస్‌లో సెలెబ్రేట్ చేసుకుంటారన్న సంగతి తెలిసిందే. అక్కడికే మెగా ఫ్యామిలీ, అల్లు ఫ్యామిలీ అంతా కలిసి వెళ్తుంది. మూడు రోజులు అక్కడే అంతా ఎంజాయ్ చేసి వస్తుంటారు.అసలే ఇప్పుడు అల్లు వర్సెస్ మెగా ఫ్యామిలీ అన్నట్టుగా ఉంది. ఇలాంటి టైంలో మెగా సంక్రాంతి సెలెబ్రేషన్స్ ఎలా ఉంటాయో అని అంతా ఎదురుచూస్తున్నారు. ఇలాంటి టైంలో చిరంజీవి ఢిల్లికి పయనమయ్యారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆహ్వానం మేరకు ఆయన ఢిల్లికి బయల్దేరారు. అసలు సంక్రాంతికి పండుగను మెగా, అల్లు ఫ్యామిలీ కలిసి ఎంతో గ్రాండ్‌గా సెలెబ్రేట్ చేసుకుంటాయి. ప్రతీ సారి ఈ మెగా సంక్రాంతి వీడియోలు, ఫోటోలు సోషల్ మీడియాని ఊపేస్తుంటాయి. ఈ సారి బన్నీ, చరణ్, చిరు ఇలా అందరూ కలిసి సందడి చేస్తారా? అని అంతా ఎదురుచూశారు. కానీ చూస్తుంటే ప్లానింగ్స్ అంతా మారిపోయినట్టుగా ఉంది. చిరంజీవి ఏమో ఇలా ఢిల్లీకి పయనం అయ్యారు. మరి ఈ సారి మెగా సంక్రాంతి ఉండదా? అని అంతా అనుకుంటున్నారు. ప్రతీ సంక్రాంతి సెలెబ్రేషన్స్‌కు అకిరా, ఆద్యలు కూడా వస్తుంటారు. ప్రతీ సారి అకిరా వీడియోలు, ఫోటోలు అయితే నెట్టింట్లో తెగ ట్రెండ్ అవుతుంటాయి.

గత ఏడాది అకిరా వాయించిన యానిమల్ సాంగ్ అందరినీ అలరించింది. మరి ఈ సారికి మెగా సంక్రాంతి ఫోటోలు, వీడియోలు ఉంటాయో లేదో చూడాలి. చిరంజీవి లేకపోయినా రామ్ చరణ్ లేదా ఉపాసన ఎవరో ఒకరు ఫ్యామిలీ మొత్తాన్ని కో ఆర్డినేట్ చేసి పండుగను జరిపిస్తుంటారు. ఇప్పటి వరకు అయితే వీరంతా బెంగళూరుకు వెళ్లినట్టుగా ఎక్కడా ఫోటోలు, వీడియోలు అయితే కనిపించలేదు. ఇక రేపు ఈ ఫ్యామిలీల నుంచి ఎవరైనా పోస్టులు పెడతారా? పండుగకు సంబంధించిన వీడియోల్ని షేర్ చేస్తారా? లేదా? అన్నది చూడాలి. ఇక రామ్ చరణ్ ప్రస్తుతం గేమ్ ఛేంజర్ అంటూ థియేటర్లో సందడి చేస్తున్నాడు. గేమ్ ఛేంజర్ సినిమాకు మిక్స్డ్ టాక్ వచ్చిన సంగతి తెలిసిందే.





# సాయం పొందిన వాడికి కూడా తెలీదు!..

రామ్ చరణ్ అన్ స్టాపబుల్ షోలో సందడి చేసిన సంగతి తెలిసిందే. ఇప్పటికే పార్ట్ వన్ అంటూ ఓ ఎపిసోడ్‌ను ఆహా టీం వదిలింది. అందులో బాలయ్యతో కలిసి రామ్ చరణ్ చాలానే విషయాలు పంచుకున్నాడు. పర్సనల్ విషయాలు పంచుకుంటూ రామ్ చరణ్ కూడా కాస్త ఎమోషనల్ అయ్యాడు. క్లీంకార గురించి కూడా చెప్పాడు. ఇక రెండో పార్ట్‌లో శర్వానంద్, యూవీ విక్రమ్ వచ్చారు. ఈ క్రమంలో రామ్ చరణ్ గురించి శర్వా చెప్పిన విషయాలు వైరల్ అవుతున్నాయి.

శర్వానంద్, రామ్ చరణ్, యూవీ విక్కీ ముగ్గురూ మంచి స్నేహితులన్న సంగతి తెలిసిందే. అందుకే రామ్ చరణ్ కోసం ఆహా టీం అన్ స్టాపబుల్ షోలో ఆ ఇద్దరినీ పిలిపించారు. ఇక ఈ ముగ్గురితో బాలయ్య సరదాగా ఆడుకున్నారు. ఆ ముగ్గరుకీ ఓ వాట్సప్ గ్రూప్ ఉందట. అందులో చివరగా చేసిన మూడు మెసెజ్‌లు చెప్పమని ఇరికించే ప్రయత్నం చేశాడు బాలయ్య. కానీ వారు తప్పించుకున్నట్టుగా కనిపిస్తోంది. అన్ స్టాపబుల్ షోలో రామ్ చరణ్, బాలయ్య చేసిన సందడికి సంబంధించిన రెండో పార్ట్ ప్రోమోను తాజాగా రిలీజ్ చేశారు.

ఇందులో రామ్ చరణ్ మరింత సరదాగా కనిపించాడు. బాబాయ్ పవన్ కళ్యాణ్‌ను ఇమిటేట్ చేశాడు. ఉపాసనతో పరిచయం, ప్రేమ గురించి మాట్లాడాడు. అలా పడిపోయాను అంతే అంటూ రామ్ చరణ్ చాలా విషయాల్నే పంచుకున్నట్టుగా కనిపిస్తోంది. ఇక డార్లింగ్ ప్రభాస్ పెళ్లి గురించి కూడా లీక్ ఇచ్చినట్టే అనిపిస్తోంది. డార్లింగ్‌తో బాలయ్య ఫోన్లో మాట్లాడుతూ.. రామ్ చరణ్ హింట్ ఇచ్చాడు, లీక్ చేశాడని చెబుతున్నాడు.

ఇక శర్వా, విక్కీ, చెర్రీలతో బాలయ్య బాగానే ఆడుకున్నాడు. ఈ ముగ్గరి సీక్రెట్లను బయట పెట్టే ప్రయత్నం చేశాడు. అయితే రామ్ చరణ్ గురించి శర్వా చాలా గొప్పగా చెప్పాడు. రామ్ చరణ్ సాయం చేస్తే.. ఆ సాయం పొందిన వాడికి కూడా రామ్ చరణ్ సాయం చేశాడని తెలీదు అంటూ శర్వా చెప్పుకొచ్చాడు. అంటే అంత రహస్యంగా, ఎవ్వరికీ తెలియకుండా సాయం చేస్తాడన్న మాట. దటీజ్ రామ్ చరణ్ అంటూ నెట్టింట్లో ఈ వీడియోని వైరల్ చేస్తున్నారు. ఇక ఈ ప్రోమోలోనే అకిరా నందన్ ఎంట్రీ గురించి రామ్ చరణ్ మాట్లాడాడు. ఎంట్రీ డేట్ కూడా ఫిక్స్ చేసినట్టుగా కనిపిస్తోంది. మరి నిజంగానే అకిరా డెబ్యూ మీద రామ్ చరణ్ మాట్లాడాడా? లేదంటే ప్రోమోలో అలా కట్ చేశారా? అన్నది చూడాలి. ఈ ఎపిసోడ్ జనవరి 17న స్ట్రీమింగ్ కాబోతోంది.

# ఊర్వశి రౌతేలాతో బాలయ్య స్టెప్పులు..



ఈ సంక్రాంతికి డాకు మహారాజ్‌తో మరో బ్లాక్ బస్టర్ తన ఖాతాలో వేసుకుంటున్నారు నందమూరి బాలకృష్ణ. బాబీ కొల్లి డైరెక్షన్‌లో వచ్చిన ఈ సినిమాకి పాజిటివ్ టాక్ రావడంతో అప్పుడే సక్సెస్ పార్టీ కూడా చేసేసుకుంది మూవీ టీమ్. ఇందుకు సంబంధించిన వీడియోలు ఒక్కొక్కటిగా బయటికొస్తున్నాయి. తాజాగా ఊర్వశి రౌతేలాతో దబిడి దిబిడి పాటకి బాలయ్య స్టెప్పులేసిన వీడియో వైరల్ అవుతోంది. దీన్ని ఊర్వశి తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది.

'డాకు మహారాజ్'.. సినిమానే ఈ సంక్రాంతికి విన్నర్ అంటూ ఇప్పటికే ఫ్యాన్స్ సోషల్ మీడియాలో హంగామా చేస్తున్నారు. సినిమాకి పాజటివ్ టాక్ రావడం.. రివ్యూలన్నీ కమర్షియల్ సక్సెస్ ఖాయం అంటూ చెప్పేయడంతో మూవీ టీమ్ చెలరేగిపోతుంది. సినిమా రిలీజైన ఆదివారం నాడు రాత్రే సక్సెస్ పార్టీ అరేంజ్ చేశారు నిర్మాత నాగవంశీ. ఈ పార్టీకి మూవీ టీమ్‌తో పాటు ఇండస్ట్రీలో బాలయ్యకి అత్యంత సన్నిహితులైన కుర్ర హీరోలు కూడా హాజరయ్యారు.

ఈ పార్టీకి సంబంధించిన వీడియోలు ఒక్కొక్కటీ సోషల్ మీడియాలోకి వస్తున్నాయి. సిద్ధూ జొన్నలగడ్డ, విశ్వక్ సేన్‌తో కలిసి బాలయ్య చేసిన సందడి మాములుగా లేదు. ఈ కుర్ర హీరోలు ఇద్దరికీ బాలయ్య ప్రేమగా ముద్దులు పెడుతున్న వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. మరోవైపు బాలీవుడ్ బ్యూటీ ఊర్వశి రౌతేలాతో బాలకృష్ణ చిందులు వేస్తున్న మరో వీడియో వచ్చింది.

ఈ వీడియోని ఊర్వశి సోషల్ మీడియాలో షేర్ చేసింది. డాకు మహారాజ్ సక్సెస్ పార్టీ అంటూ దీనికి క్యాప్షన్ ఇచ్చింది. ఈ వీడియోలో ఊర్వశితో కలిసి బాలయ్య దబిడి దిబిడి సాంగ్‌కి స్టెప్పులేశారు. అయితే ఊర్వశి కొన్ని చోట్ల



నవ్వుతూ కనిపించినా ఒక్కోసారి ఇబ్బంది పడిందంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. బాలయ్య-ఊర్వశి డ్యాన్స్ చేస్తుండగా వెనకాల విశ్వక్ సేన్ సిగరెట్ తాగుతూ కనిపించాడు.

నిజానికి సినిమాలో దబిడి దిబిడి పాటకి బాలయ్య వేసిన స్టెప్పులపై సోషల్ మీడియాలో దారుణంగా ట్రోల్స్ వచ్చాయి. కూతురు వయసున్న హీరోయిన్‌తో బాలయ్యకి ఇలాంటి స్టెప్పులు కంపోజ్ చేయడమేంటి అంటూ శేఖర్ మాస్టర్‌ని కూడా నెటిజన్లు ఏకిపారేశారు. అయితే థియేటర్లో బాలయ్య ఫ్యాన్స్ మాత్రం ఈ పాటని తెగ ఎంజాయ్ చేస్తున్నారు. అయితే సోషల్ మీడియాలో ట్రోల్స్ వచ్చిన ఇదే పాటకి పార్టీలో ఊర్వశితో బాలయ్య అంతకుమించి అనేలా డ్యాన్స్ చేయడం కొసమెరుపు.

ఈ వీడియోపై నెటిజన్లు కామెంట్లు చేస్తూనే ఉన్నారు. కానీ ఎప్పటిలానే బాలయ్య వీటిని పట్టించుకోరనే విషయం అందరికీ తెలిసిందే. ఇక సినిమా విషయానికొస్తే డాకు మహారాజ్‌కి ఫ్యాన్స్ ఫిదా అయిపోయారు. సినిమా అద్భుతంగా ఉందని.. డాకు పాత్రలో బాలయ్య యాక్షన్ గూస్ బంప్స్ తెప్పించేలా ఉందంటూ పోస్టులు పెడుతున్నారు. రామ్ చరణ్ గేమ్ ఛేంజర్ సినిమాకి ఊహించినంత టాక్ రాకపోవడం.. బాలయ్య సినిమాకి మాంచి ఊపిచ్చింది. ఇదే ఊపులో కలెక్షన్లు కూడా గట్టిగానే కొడుతుంది డాకు మహారాజ్. తొలి రోజు రూ.56 కోట్ల వసూళ్లు సాధించిందంటూ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రకటించింది.

# కూతురు బర్త్ డే..



శ్రియా ప్రస్తుతం తన కూతురి బర్త్ డేను గ్రాండ్‌గా సెలెబ్రేట్ చేసినట్టుగా కనిపిస్తోంది. ఇక కూతురి బర్త్ డే పార్టీలో ఇలా బికినీలో సందడి చేసింది. కూతురి బర్త్ డే కోసం ఇలా మాల్దీవులకు వెళ్లినట్టుగా కనిపిస్తోంది. ఇక అక్కడే ఇలా తన ఫ్యామిలీతో కలిసి శ్రియా రెచ్చిపోయింది. తల్లైనా తగ్గేదేలే అన్నట్టుగా అందాల ప్రదర్శన చేసింది. ఇక శ్రియా బికినీ ఫోటోలు, ఆ పోజులు చూసి కుర్రాళ్లకు మైండ్ బ్లాక్ అవుతోంది.

శ్రియ ప్రస్తుతం కుర్ర హీరోయిన్లకు పోటీ ఇచ్చేలా బికినీలో పోజులు పెట్టేసింది. తన కూతురు రాధ బర్త్ డే అంటూ ఫ్యామిలీ అంతా కలిసి అలా వెకేషన్‌కు వెళ్లినట్టుగా ఉన్నారు. ఇక అక్కడ ఇలా తన ఫ్యామిలీతో కలిసి శ్రియా దుమ్ములేపేసింది. తాజాగా శ్రియా వదిలిన బికినీ అందాలను చూసి కుర్రాళ్లకు దిమ్మ తిరిగి పోయి ఉంటుంది. అసలే శ్రియా ఇప్పటికీ తన నాజూకు అందంతో నెట్టింట్లో మంటలు పుట్టించేస్తుంటుంది. ఇప్పుడు ఇలా ఏకంగా బికినీలో ట్రీట్ ఇచ్చేసింది.

శ్రియా ఒకప్పుడు టాప్ హీరోలందరితో నటించి ఎన్నో బ్లాక్ బస్టర్ హిట్లను తన ఖాతాలో వేసుకుంది. టాలీవుడ్‌లో టాప్ హీరోలందరితో నటించడమే కాకుండా ఆ టైంలో ఉన్న కుర్ర హీరోలతోనూ సినిమాలు చేసింది. అటు సీనియర్స్, ఇటు జూనియర్స్ అంటూ అందరితో కలిసి స్టెప్పులు వేసింది. చిరు, బాలయ్య, నాగ్,వెంకీ ఇలా అందరితోనూ శ్రియాకు బ్లాక్ బస్టర్ హిట్లున్నాయి. ఇక ప్రభాస్, మహేష్, పవన్ కళ్యాణ్ వంటివారితోనూ నటించి హిట్లు కొట్టేసింది.

టాలీవుడ్‌లో పీక్ టైంను చూసింది. అలాంటి తరుణంలోనూ శ్రియా పక్క భాషల్లోనూ నటించడం స్టార్ట్ చేసింది. ఇక టాలీవుడ్‌కు దూరంగా మెల్లిగా అలా వెళ్తూ వచ్చింది. ఆ టైంలోనే కొత్త హీరోయిన్లు కూడా వస్తూ ఉండటంతో శ్రియాకు ఆఫర్లు తగ్గాయి. బాలీవుడ్, కోలీవుడ్‌లోనూ శ్రియా మంచి రోల్స్‌ను పోషిస్తూ వచ్చింది. అయితే మధ్యలో శ్రియా గ్యాప్ ఇచ్చి మళ్లీ సెకండ్ ఇన్నింగ్స్‌లా తెలుగులో ట్రై చేసింది. గమనం అంటూ ఇలా ఏవో కొన్ని ప్రయోగాలు చేసింది.

ఆర్ఆర్ఆర్ మూవీ అయినా శ్రియాకు మంచి ఆఫర్లను తెచ్చి పెడుతుందని అనుకుంటే అదీ జరగలేదు. ఇప్పుడు శ్రియా తెలుగులో ఆఫర్ల కోసం చూస్తున్నట్టుగా కనిపిస్తోంది. కానీ ఆమె ఫోకస్ ఎక్కువగా బాలీవుడ్ మీదే ఉన్నట్టుగా కనిపిస్తోంది. అందుకే ముంబైలో శ్రియా సెటిల్ అయింది. ఇక వెకేషన్లకు వెళ్లినప్పుడు నెట్టింట్లో మాత్రం అందాల ఆరబోతతో మంటలు పెట్టేస్తుంటుంది.

# విదాముయార్చి ట్రైలర్ అనౌన్స్‌మెంట్ టైం ఫిక్స్..!

కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తున్నాడని తెలిసిందే. వీటిలో ఒకటి మగిజ్ తిరుమేని దర్శకత్వం వహిస్తున్న విదాముయార్చి ఒకటి. అభిమానులు, మూవీ లవర్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ట్రైలర్ అప్‌డేట్ ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తున్నాడని తెలిసిందే. వీటిలో ఒకటి మగిజ్ తిరుమేని దర్శకత్వం వహిస్తున్న విదాముయార్చి ఒకటి. ఏకే 62గా వస్తోన్న ఈ చిత్రంలో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. కాగా అభిమానులు, మూవీ లవర్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ట్రైలర్ అప్‌డేట్ ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. తాజా సమాచారం ప్రకారం ఈ మూవీ ట్రైలర్‌ను ఎప్పుడు లాంచ్ చేయబోతున్నారనే దానిపై రేపు క్లారిటీ ఇవ్వనున్నారు. లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై



వస్తోన్న ఈ మూవీలో యాక్షన్ కింగ్ అర్జున్ సార్జా కీలక పాత్ర పోషిస్తుండగా.. రెజీనా కసాండ్రా మరో కీ రోల్‌లో నటిస్తోంది. ఆరవ్ కీ మరో ముఖ్య పాత్రలో నటిస్తున్నాడు. ఇప్పటికే విదాముయార్చి నుంచి షేర్ చేసిన పోస్టర్లు నెట్టింట చక్కర్లు కొడుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ చిత్రంలో అజిత్ కుమార్ మరోవైపు అధిక్ రవిచంద్రన్ డైరెక్షన్‌లో ఏకే 63 కూడా చేస్తున్నాడు. గుడ్ బ్యాడ్ అగ్లీ టైటిల్‌తో వస్తోన్న ఈ సినిమా షూటింగ్ దశలో ఉంది. ఈ మూవీని జనవరి 31న కానీ లేదా ఫిబ్రవరి 7న కానీ విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నట్టు వార్తలు హల్ చల్ చేస్తుండగా.. మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.